ఓడినా.. గెలిచినా ప్రజల మధ్యే ఉంటా

- ఓటమికి నైతిక బాధ్యత నాదే..
- కార్యకర్తలు అధైర్యపడవద్దు
- రాందాస్‌నాయక్‌కు శుభాకాంక్షలు
- మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్

వైరాటౌన్/ కొణిజర్ల, డిసెంబర్ 4 : ఓడినా, గెలిచినా ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజలతోనే తిరుగుతానని, ఎవరు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని బీఆర్ఎస్ శ్రేణులతో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అన్నారు. సోమవారం వైరాలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం, కొణిజర్లలో పార్టీ శ్రేణులతో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరిని ఆప్యాయతగా పలకరించారు.. అధైర్యపడవద్దని, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళికృష్ణ, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మేదర మెట్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, రెబ్బవరం, తాటిపూడి సర్పంచులు సాదం రామారావు, బట్టా భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేశ్, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్‌కుమార్, పెరుగు ప్రసాద్, దొంతెబోయిన గోపి, నూకల వాసు, చక్రవర్తి, దేవరాజు, పారుపల్లి నాగం, ముత్తమాల విజయరాజు, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేశ్, మోటపోతుల సురేశ్, బోస్, మాదినేని లక్ష్మణ్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మన్నేపల్లి శ్రీనివాసరావు, వేముల రవి, యండ్రాతి గోపాలరావు, మడుపల్లి కృష్ణ, నాని, విలాసాగరం నరేశ్, గోరింట్ల చందు, నారపోగు కిరణ్, రాజేశ్, బత్తుల శ్రీనివాసరావు, ఏలయ్య, కొణిజర్ల బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, పోట్ల శ్రీను, బోడపోతుల బాబు, దొడ్డపునేని రామారావు, పాముల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, జడ మల్లేష్, చల్లా మోహన్‌రావు, తాళ్లూరి చిన్నపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వైరా జడ్పీటీసీకి పరామర్శ

జడ్పీటీసీ కనకదుర్గను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరాటౌన్, డిసెంబర్ 4 : వైరా జడ్పీటీసీకి నంబూరు కనకదుర్గ భర్త నంబూరు లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఏదునూరి శ్రీను, మరికంటి శివ సోమవారం ఆమెను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

వెండి కిరీటం బహూకరణ

వెండి కిరీటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

వైరారూరల్, డిసెంబర్ 4 : వైరా మండలం శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి ఆలయ కమిటీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, భారతి దంపతులు రూ.96 వేలతో తయారు చేయించిన వెండి విగ్రహాన్ని ఆలయ పూజారికి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులను ఆలయ పూజారి శాలువాతో సత్కరించారు. చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకమాస పూజలు

కారేపల్లి, డిసెంబర్ 4 : మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు 'కార్తీక సోమవారం' పూజలు నిర్వహించారు. కారేపల్లి శివాలయంతోపాటు సాయిబాబా మందిరం, సంత సమీపంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, పెద్దమ్మ ఆలయం, బీక్యాతండా, గేట్‌కారేపల్లి, ఉసిరికాయలపల్లి, కోటిలింగాల, లింగంబంజర శివాలయాల్లో మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. ఇంటివద్ద తయారు చేసి తీసుకొచ్చిన నైవేద్యాలను దేవతలకు సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. ఆలయాల ప్రాంగణంలో ఉన్న పుట్టల్లో పాలు పోసి పండ్లు, ఫలహారాలు సమర్పించి పూజలు చేశారు.

తల్లాడలో..

తల్లాడ, డిసెంబర్ 4 : కార్తీక సోమవారం సందర్భంగా దేవాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లాడ శివాలయంలో తెల్లవారుజాము నుంచే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. కుర్నవల్లి, అంజనాపురం, నూతనకల్, నారాయణపురం, అన్నారుగూడెం, పినపాకలోని ఆలయాల్లో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజల్లో అర్చకుడు కంచల సతీష్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

బేతుపల్లిలో..

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 4 : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సోమవారం కార్తీక శుక్ల అష్టమి సందర్భంగా బేతుపల్లి శ్రీభువనేశ్వరి సమేత గౌతమేశ్వరస్వామికి భక్తులు పెద్దఎత్తున పూజలు చేశారు. ఉదయం 5 గంటలకు గణపతి పూజ, గోత్రనామార్చన, రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామున కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం 6గంటలకు ఆకాశదీపం, లలితాసహస్రనామ పారాయణం నిర్వహించగా ఆలయంలో భక్తులు కార్తీకదీపాలు, లక్ష వొత్తుల పూజలు చేశారు.

తల్లాడ శివాలయంలో పూజలు

కారేపల్లి : పుట్టకు పాలు పోస్తున్న నాగమ్మ భక్తులు

బేతుపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిరుద్యోగ సమస్యపై పోరాడుతా..

కోటూరి మానవతారాయ్

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 4 : తెలంగాణ నిరుద్యోగ సమాజానికి తన అవసరం ఉందని నిరుద్యోగ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కోటూరి మానవతారాయ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడం కోసం ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. పదేళ్లు పోరాటం చేసిన తనని కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, అవమానభారంతో ఉన్న తనని బీఆర్ఎస్ పార్టీ అక్కున చేర్చుకుందని స్పష్టంచేశారు. అందుకే 23 ఏళ్ల కాంగ్రెస్ బంధాన్ని తెంపుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కాదు... నాకు ఆత్మగౌరవం ముఖ్యమని పేర్కొన్నారు. ఊపిరి ఉన్నంతవరకు నిరుద్యోగులు, ప్రజల కోసం కొట్లాడతానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఆరునెలల్లో నెరవేర్చకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలబడతానని కోటూరి స్పష్టం చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకున్నయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం -2 బ్రాంచ్ వారు బచ్చిన బొగట్లు ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించకొని **కనబడలేదున శకునాలపై, వయస్సు :** 37సం||లు, తండ్రి : పరదయ్య, వృత్తి : ఫోటో గ్రాఫర్, **నివాసం :** ఇ.నెం. 1-5-88, సారథినగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తనితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తమవల్ల మన్న అభ్యంతరములకు నాకున్నయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా, ప్రజాపరిషత్ సబ్ రిజిస్ట్రార్ కూసుమంచి, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామపంచాయితీ పరిధిలో జీళ్ళచెరువు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 397/ఆ1/1/2, 399ఆ2/2/1/2, 399ఆ2/1/1/1/2, 399ఆ1/2/1/1/2, 399ఆ1/2/2/1/1/2, 399ఆ2/2/1/1/2, 399ఆ2/2/2/2/1/1/2, 402ఆ2/2/1/1/2, 402ఆ2/2/2/1/1/1/2, 397/ఆ1/1/1/2, 399ఆ2/2/2/1/1/2, 399ఆ2/2, 399ఆ1/2/1/1/1/2, 399ఆ1/2/2/2, 399ఆ2/2/2/1/1/1/2, 399ఆ2/2/2/2, 403ఆ2/2/1/1/1/2, 402/ఆ2/2/2/2, 397ఆ1/2, 399ఆ2/2/2, 399ఆ2/2/1/2, 399ఆ1/2/1/2, 399ఆ1/2/2/1/2, 399ఆ2/2/1/2, 399ఆ2/2/2/1/2, 402ఆ2/2/1/2, 402ఆ2/2/2/1/2, 397ఆ1/1/1/1/1, 397/ఆ1/1, 399ఆ2/2/1/1/1/1, 399ఆ2/1/1/1/1, 399ఆ1/2/1/1/1/1, 399ఆ1/2/2/1/1/1/1, 399ఆ2/2/1/1/1/1, 399ఆ2/2/2/1/1/1/1, 402ఆ2/2/1/1/1/1/1, 402ఆ2/2/2/1/1/1/1, 397ఆ1/1/1/1/1/2, 399ఆ2/2/1/1/1/2, 399ఆ2/1/1/2, 399ఆ1/2/2/1/1/2, 399ఆ2/2/1/1/1/1/2, 402ఆ2/2/1/1/1/1/2, 402ఆ2/2/2/1/1/2 అన్ని సర్వే నెంబర్ల మీం,లే ప్లాటు నెంబరు : 54/పార్ట్, **డాక్యుమెంట్ నెంబర్ :** 5142/2022, డిస్ట్రిక్టు : 100-00 చ||గ||| = 83-61 చ||మీ||| గల స్థిరాస్తి నివేశన భాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు :** 30 అడుగుల వెడల్పు గల ప్రవేజుడ్ రోడ్డు, **పడమర :** ప్లాటు నెంబరు : 82, **ఉత్తరం :** ప్లాట్ నెంబరు :54/పార్ట్, **దక్షిణము :** ప్లాటు నెంబరు : 53.

దండా సుధాకర్‌రావు

అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

వైరారూరల్ : దాచాపురంలో పట్టాలు కప్పుతున్న రైతు

వేంసూరు : ధాన్యపురాశులపై పట్టాలు కప్పి కాపాడుకుంటున్న రైతులు

అకాల వర్షం.. అన్నదాతల ఆందోళన

తుపాన్ ప్రభావంతో వాతావరణం చల్లబడి సోమవారం చలిగాలులతో కూడిన వర్షం కురవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. వరి కోసి వడ్లను రోడ్లపై ఆరబోసిన రైతులు, కల్లాల్లో మిర్చి ఉన్న రైతులు అప్రమత్తమయ్యారు. కోతకు వచ్చిన వరిపంటను యంత్రాలతో త్వరతత్వరగా కోయిస్తున్నారు. కోసిన వరిపంటను రహదారుల వెంట ఆరబెడుతున్నారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యంపై రైతులు టర్పాలిన్ పట్టాలు కప్పి కాపాడుకున్నారు. వర్షంతో పంటలు నష్టపోయే పరిస్థితి ఉండడంతో ఆందోళన చెందుతున్నారు.

– నెట్‌వర్క్

పెనుబల్లిలో..

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, DARA JANARDANA RAO, R/o. 7-72 Achuthapuram Post, Aswaraopet Mdl., Bhadradri Kothagudem, TS-507 301. Changed My Name as DARA JANARDHANA RAO.

NT-313038

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.